# 18 సూర్య

వ వసంతంలోకి ...

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

గురువారం 17 అక్టోబర్ 2024 | పేజీలు : 9


## రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మధుసూదన్ రెడ్డి

### – కార్యక్రమానికి హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి పొన్నం తదితరులు




రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 16) : రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎలుగంటి మధుసూదన్ రెడ్డి బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు.

4 లో

## మహేశ్వరం నియోజకవర్గం రోడ్లకు

# రూ. 17 కోట్లు మంజూరు

### తెలంగాణ ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు లక్ష్మారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అక్టోబరు 16): మహేశ్వరం నియోజకవర్గానికి గ్రామీణ రోడ్లకు (కన్స్ట్రక్షన్ ఆఫ్ రూరల్ రోడ్స్) రూ. 17 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కెఎల్‌ఆర్ మాట్లాడుతూ...మహేశ్వరం, కందుకూరు మండలాల్లో బీటీ, రోడ్ల విస్తరణ, బ్రిడ్జిల మరమ్మతులకు ఈ నిధులు వియోగిస్తామని తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రులు సీతక్క , జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు లక్ష్మారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి సారించేలా ప్రభుత్వ పెద్దలను కలిసి గతంలో వినతిపత్రాలు అందజేశారు. ఫోర్త్ సిటీ, ఫార్మా, మెట్రో కారిడార్, హెల్త్ - ఎడ్యుకేషన్ హబ్ లతో మహేశ్వరం నియోజకవర్గం మహానగరంగా మారుతున్న తరుణంలో రోడ్ల విస్తరణకు తెలంగాణ ప్రభుత్వం నిధులు మంజూరు చేయటం హర్షనీయమని కేఎల్‌ఆర్ తెలిపారు. ఇప్పటికే ఫాక్స్ కాన్ లాంటి అంతర్జాతీయ కంపెనీలతో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం... పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకూ పెద్ద పీట వేస్తుందని కెఎల్‌ఆర్ తెలిపారు.

## ధాన్యం సేకరణ ప్రక్రియ సమగ్ర ప్రణాళికతో

# ముందుకు వెళ్లాలి...

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్( అక్టోబర్ 16):ఖరీఫ్ 2024-25 సంవత్సరానికి గాను ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగేలా సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టర్ చాంబర్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ.... వానాకాలం పంట ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా, పూర్తిగా పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం సేకరణ ముగిసే అంతవరకు పకడ్బందీగా పర్యవేక్షణ కొనసాగాలించాలన్నారు. జిల్లా లో 125 సెక్టార్లు 105000వరి ధన్యం వస్తుందని, ,42382.080 సన్న రకం 18 సెంటర్లు , 62617.920 దొడ్డు రకం, 107 సెంటర్లు ద్వార ధాన్యం కొనుగోలు కోసం వేరువేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి కేంద్రంలో తప్పనిసరిగా వేయింగ్ మిషన్, ఆన్లైన్లో వివరాలు నమోదు కోసం ట్యాబ్ లు సమకూర్చుకోవాలన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలును నిరంతరం పర్యవేక్షించి ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. నాణ్యత ప్రమాణాలను సాకుగా చేసుకొని రైతులకు నష్ట పరిచే ప్రయత్నాలను ఎంత మాత్రం ఉపేక్షించడం జరగదన్నారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలు 500 రూపాయలు బొనస్ చెల్లిస్తున్నందున ధాన్యం సేకరించి చే విషయంలో జాగ్రతలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారుల పై ఉందన్నారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి , డి ఆర్ డి ఏ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, డి సి ఎస్ ఓ మోహన్ బాబు, డి ఏం సి ఎస్ విజయలక్ష్మి, మార్కెటింగ్ అధికారి సారంగపాణి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సామా ఎంక్లేవ్ రోడ్ల దుస్థితి పట్టించుకోరా..?

### - వినరు..చూడరు...పట్టించుకోరు... ఏంటి - నాలుగేళ్లుగా గంకర తేలిన రోడ్లపై ప్రయాణం





శంషాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 15) ఈ రోడ్డు దుస్థితి పట్టించుకునే నాధుడే లేడా...? గతంలో అనేక పర్యాయాలు ఇక్కడి రహదారుల దుస్థితిపై అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలిపినప్పటికీ పట్టించుకోవడం లేదు. బహుళ అంతస్తుల నిర్మాణాలు ఉన్న ఈ ప్రాంతంలో అధ్వానంగా అడుగుదీసి అడుగు వే లేని విధంగా ఉన్న రహదారుల దుస్థితిపై గతంలో అనేక పర్యాయాలు అధికారులకు ప్రజా ప్రజలకు మొరపెట్టుకున్న దుష్టిసారించిన దాఖలాలు లేవు. మిగతా 2లో

## నిధులు విడుదలతో గ్రామీణ రోడ్లకు మహర్దశ



కందుకూరు, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 16): రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదలచేయడంతో గ్రామీణ ప్రాంత రోడ్లకు మహర్ధశ వచ్చిందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం కాంగ్రెస్ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాపంగా 91 నియోజకవర్గాలలో 641 పనులు చేపట్టడానికి 13 వందల 23 కిలోమీటర్ల మేర నూతన రహదారుల నిర్మాణం కోసం 1377 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గంలోని గ్రామీణ రోడ్ల విస్తరణకు మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేఎల్‌ఆర్ కృషితో 17 కోట్ల రూపాయలను కేటాయించడం సీఎం రేవంత్‌రెడ్డి, ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబుకు, కెఎల్‌ఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంచార్జీ కిచ్చెన్న లక్ష్మారెడ్డి అభివృద్ధికై ప్రభుత్వం పెద్దలను నిరంతరం వినతిపత్రాలు ప్రతిపాదనల ఫలితమే అని తెలిపారు.పోర్త్ సిటీ, పార్మా, మెట్రో కారిడార్, హెల్త్ ఎడ్యుకేషన్ హబ్‌లతో నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి సాధింస్తుందన్నారు. అంతర్జాతీయ సంస్థ పాక్స్‌కాన్ ద్వారా వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అందుతాయని ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అందుగుల సత్యనారాయణ, బాబురావు, ఏకుల మహేందర్,గణేష నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సామా ఎంక్లేవ్ రోడ్ల దుస్థితి పట్టించుకోరా..?



**మొదటిపేజీ తరువాయి...** శంషాబాద్ పురపాలక పరిధిలోని సామా ఎన్క్లేవ్ లో రోడ్ల దుస్థితి సంపన్నులు ఉండే ఈ కాలనీలు బహుళ అంతస్తుల నిర్మాణాలతో అభివృద్ధి చెరువేగంగా జరుగుతున్న ఈ ప్రాంతంలో రోడ్ల తీరి చూస్తే గ్రామీణ ప్రాంతాల రోడ్ల కంటే అధ్వాన్నంగా మారాయని సామా ఎంక్లేవ్ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సామా ఎంక్లేవ్ లోనే ఎందుకు ఈ దుస్థితి మధుర నగర్ ఆర్బి నగర్ తదితర ప్రాంతాల్లో రహదారులు ఉన్నప్పటికీ మధుర నగర్లో పలుచోట్ల సామ ఎన్క్లేవ్ లో చాలాచోట్ల రోడ్ల దుస్థితి మరీ దారుణంగా మారింది . అంతర్జాతీయంగా పేరు పొందుతున్న శంషాబాద్ ఎయిర్పోర్టు ఫ్లై ఓవర్ నిర్మాణాలు ఔటర్ రింగ్ రోడ్లు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి కానీ పట్టణంలో పలుచోట్ల నడవడానికి వీలులేని రోడ్లు నవ్విపోతురు గాక నాకేమి సిగ్గు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. సంపన్నులు బౌహులంతస్తుల నిర్మాణాలు ఉండే ఈ ప్రాంతంలో రోడ్లపై దృష్టి పెట్టకపోవడం చూసినవారికి ఆశ్చర్యం కలగక మానదు. ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున హొటల్స్ పాఠశాలలు ఆసుపత్రులు నిత్యం ఈ మార్గంలో వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ ప్రాంతంలో రోడ్డు దుస్థితి దారుణంగా తయారైందని స్థానికులు వాపోతున్నారు. వర్షం పడిన ప్రతిసారి పెద్ద ఎత్తున మట్టి రోడ్లపై గుంటలు ఏర్పరి ఆ గుంటల్లో నీరు నిలవడం సాయంత్రం అయితే దోమలు ఈగలు, పందులు, కుక్కలు, గుంటల్లో సంచరించడం కాలనీకి వెళ్లే ప్రధాన రహదారులు ఇలా ఉంటే పరిస్థితి ఏమిటని అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ ప్రాంతం వ్యవసాయ ప్రాంతం ద్రాక్ష తోటలతో వ్యవసాయానికి అనుకూలమైన ప్రాంతం అంతర్జాతీయ విమానాశ్రయం రాకతో ఈ ప్రాంతం రూపురేఖలు మారిపోయాయి ఇక్కడ గజం సుమారు 80వేల లక్ష వరకు పలుకుతుందంటే ఆశ్చర్యం కలగక మానదు ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున బహులంతస్తులు నిర్మాణాలు చక చకా జరిగిపోతున్నాయి ఈ ప్రాంతం రూపురేఖలు మారిపోతున్నాయి. దినదినాభివృద్ధి చెందుతున్న సామా ఎన్క్లేవ్ లో ముఖ్యంగా రోడ్లు మాత్రం దారుణంగా ఉన్నాయి. కాలనీ ఏర్పడినప్పుడు మాత్రమే నిర్మించిన రోడ్లు కంకర తేలి కనీసం నడవడానికి వీల్లేని పరిస్థితిలో ఉన్నాయంటే అక్కడ పరిస్థితి మనం అర్థం చేసుకోవచ్చు. ఇక వర్షం పడిన ప్రతిసారి అంతే సంగతులు పెద్ద ఎత్తున గుంటలలో నీరు చేరి రావాలన్నా వెళ్లాలన్నా అడుసు తొక్క నిదే అడుగు వేయలేని దుస్థితి ఎంతోమంది సంపన్నులు తిరిగే ఈ ప్రాంతంలో రోడ్ల దుస్థితి మరీ దారుణంగా తయారైందని ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టి సారించి ఈ మార్గంలో రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# వ్యవసాయ క్షేత్రంలో దంపతుల దారుణ హత్య

★ కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్న పోలీసులు ★సంఘటన స్థలాన్ని పరిశీలించిన అడిషన ల్ డీసీపీ సత్యనారాయణ,ఏసీపీలు లక్ష్మీకాంతరెడ్డి, కేవీపీ రాజు ★దంపతుల హత్యతో ఉలికిపడ్డ కందుకూరు



కందుకూరు, మేజర్న్యూస్ ( అక్టోబర్ 16): వృద్ధ దంపతుల గుర్తు తెలియని దుండగుల చేతులలో దారుణ హత్య జరిగిన సంఘటన కందుకూరు పోలీస్టేషన్లో చేటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్కర్నూల్ జిల్లా, పెద్దకొత్తపల్లి మండలం, ముష్టిపల్లి గ్రామానికి చెందిన ఊషయ్య (70) అతని భార్య శాంతమ్మ ( 65)లు గత రెండు సంవత్సరాల క్రిందట కందుకూరు మండలం కొత్తగూడ రెవెన్యూ పరిధిలో నగరానికి చెందిన మనోహర్ రావు వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ పనులు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు.వ్యవసాయ క్షేత్రం యజమాని మనోహర్ రావు ప్రతిరోజు వృద్ధ దంపతులతో మాట్లాడే వారని, రోజు మాదిరిగానే బుధవారం ఉదయం పోన్ చేయగా వారు స్పందించకపోవడంతో తన మామిడి తోటలో ట్రాక్టర్ పనులు నిర్వహించే వ్యక్తికి పోన్ చేసి తోటలో పని చేస్తే వ్యక్తులు పోన్ ఎత్తడం లేదని ఒక సారి వెళ్లి చూడమని చెప్పగా అతను వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి వారు నివసిస్తున్న గదిలో చూడగా శాంతమ్మ రక్తం మడుగులో విగతజీవిగా పడి ఉండడం చూసి భయాందోళనకు గురై చుట్టు ప్రక్కల రైతులను పిలువగా శాంతమ్మ భర్త కూడా కనిపించకపోవడంతో తోటలో వెతకగా కొంతదూరంగా దారుణంగా హత్య కాబడిన ఉషయ్యను చూసి వెంటనే యజమానికి పోన్ ద్వారా సమాచారం అందించారు. వెంటనే యజమాని స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు కేసు నమోదు చేసుకుని క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్లతో నాలుగు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని, సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నామని అన్ని కోణాలలో దర్యాప్తు చేపట్టి నిందితులను త్వరగా పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. సంఘటన స్థలాన్ని మహేశ్వరం అడిషనల్ డీసీపీ





సత్యనారాయణ, ఏసీసీలు లక్ష్మీకాంతరెడ్డి,కేవీపీ రాజు, స్పెషల్ టీమ్ పాల్గొన్నారు. మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్లు సీఐ కే.సీతారం పేర్కొన్నారు.

# ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.. ఇరిగేషన్ శాఖపై మాజీ ఎమ్మెల్యే గుస్సా

## జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు

షాద్నగర్, మేజర్న్యూస్ (అక్టోబరు 16) ః నీటి పారుదల శాఖ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ చారిత్రక ఆనవాళ్లను కనుమరుగు చేయడంలో కొందరికి వత్తాసు పలుకుతున్నారని టీడీపీ పోలిట్బ్యూరో సభ్యులు, షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్కు ఇరిగేషన్ శాఖ పనిచేసిన తీరును వివరిస్తూ ఫిర్యాదు చేశారు. ఫరూఖ్నగర్ మండలంలోని లింగారెడ్డిగూడ గ్రామ శివారులోని సర్వే నెం.27, 28, 29, 30లలో గల భూమి చుట్టూ కాంక్రీట్ ఉపయోగించి గోడ కట్టడంపై గ్రామస్థులు ఫిర్యాదుచేశారని పేర్కొన్నారు. గ్రామ సమీపంలోని వీరమోనికుంట నుండి వరద నీరు, మిగులు జలాలు ఈ భూముల గుండా ప్రవహించి ఆర్అండ్బి డిపార్ట్మెంట్ నిర్మించిన కల్వర్టు ద్వారా గురుకుంట చెరువులోకి చేరతాయని తెలిపారు. ఈ విషయంలో ఇరిగేషన్ శాఖ అధికారులు ఒక్కోసారి ఒక్కో విధంగా వ్యవహరించారని, వాస్తవానికి విరుద్ధంగా నివేదికలు ఇచ్చారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. షాద్నగర్ ఇరిగేషన్ శాఖ డీఈ కరుణశ్రీ ఈ భూమి విషయంలో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని, కెనాల్ను ఆక్రమించి చేస్తున్న నిర్మాణాలను అడ్డుకోవాలని గతంలో ఆర్డీవో, పోలీసులకు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఈ సంఘటన జరిగిన కొంత కాలానికి సదరు అధికారిణి ఇతర అధికారులతో కలిసి జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి ఎవరిపై చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేశారో వారికే అనుకూలంగా నివేదికలు ఇచ్చారని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ఇది గడిచిన ఏడాది కాలానికి జాయింట్ ఇన్స్పెక్షన్లో పాల్గొన్న మరో ఇరిగేషన్ అధికారి సదరు భూమి యజమాని భూమి చుట్టూ కాంపౌండ్ నిర్మించి మట్టిని నింపడం మూలంగా వరద నీరు కల్వర్టులోనికి వెళ్లడం లేదని, దీంతో చెరువుకట్ట తెగిపోయే ప్రమాదం ఉందని, వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్కు ఫిర్యాదు చేసిన విషయాన్ని ఆయన జిల్లా కలెక్టర్కు ఇచ్చిన ఫిర్యాదులో ప్రస్తావించారు. ఒకేశాఖ అధికారులు ఒకే అంశంపై విభిన్న రీతిలో స్పందిస్తూ ఉండడాన్ని ఆయన ప్రశ్నించారు. లింగారెడ్డిగూడ గ్రామ శివారులో అధికారులను మచ్చిక చేసుకొని నీటి ప్రవాహానికి అడ్డుగా నిర్మించిన గోడలు తొలగించాలని, వారికి సహకరించిన ఇరిగేషన్ శాఖ అధికారులపై విచారణ జరపాలని మాజీ ఎమ్మెల్యే కోరారు.

# బదిలీపై వెళ్లిన విద్యుత్ అధికారులకు సన్మానం





చేవెళ్ల, మేజర్న్యూస్ (అక్టోబర్ 16) ః విద్యుత్శాఖలో జరిగిన బదిలీలో భాగంగా చేవెళ్లలోని ఏడీఈ స్వామి, ఏఈ జానీమోహిన్దీన్లు బదిలీ అయ్యారు. బదిలీ అయిన వారి స్థానంలో కొత్తగా ఏడీఈగా రాజేష్బాబు, ఏఈగా రాజేందర్లు బాధ్యతలు స్వీకరించారు. బుధవారం కొత్తగా వచ్చిన ఏఈ రాజేందర్కుమార్కు బాధ్యతలను బదిలీ అయిన ఏఈ జానీమోహిన్దీన్ అప్పగించారు.ఈసందర్భంగా చేవెళ్లకు చెందిన మైనార్టీ నాయకులు బదిలీ అయిన జానీమోహిన్దీన్కు వీడ్కోలు చెప్పి శాలువాతో సన్మానించారు. కొత్తగా వచ్చిన ఏఈ రాజేందర్కుమార్కు, ఏడీఈ రాజేశ్బాబులకు సన్మానం చేసి స్వాగతం తెలిపారు. సన్మానించిన వారిలో మైనార్టీ నాయకులు ఎండీ ఆహ్మద్, ఎండీ యాసీన్, ఖాలెద్, మహమూద్, జావేద్, శ్రీనివాస్రెడ్డి, ఉస్మాన్, గౌస్పాషా, అఫ్రోజ్లు ఉన్నారు.

# మల్టి పర్పస్ విదానాన్ని ఎత్తివేయాలి

## టంగుటూరి నర్సింహారెడ్డి




కొందుర్గు, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 16 ) : మల్టి పర్పస్ విదానాన్ని ఎత్తివేయాలి అని టంగుటూరి నరసింహారెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బుధవారం కొందుర్గు మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయితి వర్కస్ యూనియన్ ఏఐటియుసి కొందుర్గు మండల కమిటి ఆద్వర్యంలో ఎంపిఓ లాలయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టంగుటూరి నర్సింహారెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వం మల్టి పర్పస్ విదానాన్ని తీసుకవచ్చిందని దానిని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. గ్రామ పంచాయితి వర్కర్లకు సెలవులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితిలో పని చేస్తున్న వర్కర్లకు సి ఎఫ్, ఇఎఫ్ఐ ఎందుకు ఇవ్వరో ప్రభుత్వం సమాదానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బుద్దల జంగయ్య, రాములు, సత్యనారాయణ, యాదమ్మ, రఫి, జంగయ్య, రత్నమ్మ, సత్తేమ్మ, శంకరమ్మ, తదితరులు పాల్గోన్నారు.

# హిందువులు ఇప్పటికైనా ఏకం కావాలి

## - బీజేవైఎం కంటోన్మెంట్ కోఆర్డినేటర్ ఏ శివకుమార్ యాదవ్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : కుమ్మరిగూడ ముత్యాలమ్మ ఆలయంలో జరిగిన సంఘటనపై బీజేవైఎం కంటోన్మెంట్ కోఆర్డినేటర్ ఏ శివకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి గాని మరియు పోలీసు అధికారుల నుంచి గాని ఎలాంటి సమాచారం రాలేదు. హిందువులు ఇప్పటికైనా కళ్ళు తెరవాలని మన ఓర్పు చేతగాని తనం అనుకొని ఇష్టారాజ్యంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లింలు చెలరేగిపోతున్నారు. ఈ యొక్క ఘటన వెనుక కాంగ్రెస్ పార్టీ ఉందా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. హిందూ దేవాలయ పరస్పర దాడులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నోరు విప్పడం లేదు. కాంగ్రెస్ లో ఉన్న ఒక్క మంత్రి కూడా ఇప్పటివరకు కుమ్మరిగూడ లోని శ్రీ ముత్యాలమ్మ దేవాలయాన్ని సందర్శించలేదు . తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ నిద్రపోతుందా మరి సినిమా వాళ్లపై ఉన్న ఇంట్రెస్ట్ దేవాలయాల పైన లేదా. మనమందరం దీనికి సరైన గుణపాఠం నేర్పాలని మన హిందువులందరం ఐక్యమతతో ఉండి దీనికి న్యాయం జరిగేలా ఉద్యమించాలని బీజేవైఎం కంటోన్మెంట్ కోఆర్డినేటర్ మరియు ఇందులో మహిళలు ,పిల్లలు, పెద్దలు ప్రతి ఒక్కరు పాల్గొని ఒక ఉద్యమంలా మన దేవాలయాలను కాపాడుకునే హక్కు గుర్తుంచుకోండి అని అన్నారు.

# ఎద్దుపై చిరుత దాడి..భయాందోళనలో ప్రజలు...







## - ఎద్దుపై దాడితో నిర్ధారణ

## -సమీప ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

## -అటవీ,పోలీసు అధికారుల సూచన

**యాలాల మేజర్ న్యూస్ :(అక్టోబర్ 16)** బుధవారం మండలం పరిధిలోని రేళ్లగడ్డ తాండాలో పులి సంచారం జరుగుతున్నట్లు నిర్ధారణ అయ్యింది.తాండాలో ఎద్దుపై దాడి జరిగిన సంఘటనతో వెలుగులోకి వచ్చింది. తాండాకు చెందిన మూడవత్ గోప్యానాయక్ పొలంలో ఉన్న ఎద్దుపై దాడి చేయడంతో మృతి చెందిన సంఘటన తీవ్ర కలకలం రేపింది.సంఘటన పై మండలంలో అటవీ శాఖ రేంజ్ అధికారి రాజేందర్,బిట్ అధికారి కాశయ్య బృందం యాలాల ఎస్ఐ శంకర్ పోలీసులు బృందం సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.డీఎఫ్ఓ పొలంలో ఉన్న జంతువు పాద ముద్రలను పరిశీలించి చిరుతపులికి చెందినవిగా గుర్తించారు.ఎద్దుపై దాడి చేసింది చిన్న చిరుతపులిగా నిర్ధారించారు.ఈ సందర్భంగా అటవీశాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ... సంఘటన ప్రాంతాన్ని పరిశీలించడం పరిశీలించారు,వాటి పాద ముద్రల ఆధారంగా చిన్న చిరుతపులి గా నిర్ధారణకు వచ్చినట్లుగా తెలిపారు అదేవిధంగా ఈ పాద ముద్రలను అటవీ శాఖ వైద్యశాలకు పంపించడం జరిగిందని తెలిపారు అదేవిధంగా బాధిత రైతుకు ప్రభుత్వం తరఫున హార్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. తాండూరు అటవీ శాఖ అధికారులు,యాలాల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.డీఎఫ్ఓ పొలంలో ఉన్న జంతువు పాద ముద్రలను పరిశీలించి చిరుతపులికి చెందినవిగా గుర్తించారు.ఎద్దుపై దాడి చేసింది చిరుతపులిగా నిర్ధారించారు.ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు సమీప ప్రాంత ప్రజలకు జాగ్రత్తలు సూచించారు.తిమ్మాయిపల్లి, బండమిదిపల్లి,పగిడిపల్లి రేండ్లగడ్డ తండా పటేల్ చింత తండా ప్రజలు ఒంటరిగా అడవి వైపు వెళ్లొద్దని తెలిపారు.పశువులు,మేకలును పొలాల వద్ద,బావుల వద్ద కట్టేసి ఉంచారాదన్నారు.మహిళలు, పురుషులు,చిన్నారులు బహిర్భూమికి చెట్ల పొదల్లోకి వెళ్లరాదని సూచించారు. చీకటి పడిన తరువాత ఇంటి నుంచి బయటకు రావద్దని,ఇంట్లోనే ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రేంజ్ అధికారి రాజేందర్, బీట్ ఆఫీసర్ కాశయ్య, సెక్షన్ ఆఫీసర్ శంకర్. యాలల్ ఎస్ఐ శంకర్ పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బి టి రోడ్డు మంజూరు అవ్వడం పట్ల ఆనందం వ్యక్తపరుస్తున్న చాకల్ పల్లి గ్రామస్తులు

**చౌడాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16):** చౌడాపూర్ మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామానికి ఫతేపూర్ నుంచి వచ్చే మార్గానికి బీటీ రోడ్డు లేక చాకల్ పల్లి గ్రామస్తులు చాలా ఇబ్బందులకు గురవుతున్నామని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దృష్టికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ శేఖర్ తీసుకెళ్లడంతో ఫతేపూర్ నుంచి చాకల్ పల్లి వరకు బి టి రోడ్డును మంజూరు చేయించడం జరిగింది. బి టి రోడ్డు మంజురావడం పట్ల గ్రామ మాజీ సర్పంచ్ శేఖర్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకోవడం జరిగింది.గ్రామస్తులు అంతా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణయ్య,రాములు, లక్ష్మణ్,నిర్సబ్ తండా మాజీ సర్పంచ్ రాజు నాయక్, వెంకటయ్య, యాదయ్య, పరమేష్,కిషన్,గోన్య,అంజయ్య,శ్రీనివాస్ గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొనడం జరిగింది.



# హడలెత్తిచ్చిన చిరుత... ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...






## -ఎస్ఐ శంకర్ వెల్లడి

**యాలాల ,మేజర్ న్యూస్ :(అక్టోబర్ 16)** బుధవారం మండలం పరిధిలోని రెండ్లగడ్డ తాండాలో పులి సంచారం రేండ్లగడ్డతండా,పగిడిపల్లి,పటేల్ చింత తండా ప్రజలు అప్రమతంగా ఉండాలని ఎస్ఐ శంకర్ తెలిపారు, అడవి ప్రాంతంలో పులి సంచారం జరుగుతున్నట్లు నిర్ధారణ చేసినట్టు ఫారెస్ట్ ఆఫీసర్ అధికారులు తెలిపారు,తాండాలో ఎద్దుపై దాడి జరిగిన సంఘటనతో వెలుగులోకి రావడంతో తాండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిసూచించారు, మూడవత్ గోప్యానాయక్ పొలంలో ఉన్న ఎద్దుపై దాడి చేయడంతో మృతి చెందిన సంఘటన జిల్లావ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది.సంఘటన పై మండలంలో అటవీ శాఖ రేంజ్ అధికారి రాజేందర్,బిట్ అధికారి కాశయ్య బృందం యాలాల ఎస్ఐ శంకర్ పోలీసులు బృందం సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

# జిల్లా సొసైటీ డైరెక్టర్ గా ఎన్నికైన మొగులయ్యకు శుభాకాంక్షలు తెలిపిన మందిపాల్ వెంకట్



**చౌడాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16):** పరిగి నియోజకవర్గ పరిధిలోని కులకచర్ల మండల సొసైటీ చైర్మన్ మొగులయ్య ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ వెంకట్ సొసైటీ చైర్మన్ మొగులయ్యను కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య మాట్లాడుతూ రైతులకు సొసైటీ ద్వారా తాను చేస్తున్న సేవలను గుర్తించి తనకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డైరెక్టర్ గా స్థానం కల్పించడం వల్ల మరింత బాధ్యత పెరగడమే కాకుండా జిల్లాలో కులకచర్ల మండల సొసైటీని ప్రథమ స్థానంలో ఉంచుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగాని అంజనేయులు,కామునిపల్లి వెంకట్,చిన్న వెంకట రాములు,మొగులయ్య తదితరులు పాల్గొన్నారు

# జాయింట్ కలెక్టర్ లింగ్యా నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు

## -చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి




**చౌడాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16):**వికారాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ లింగ్యా నాయక్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...వికారాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ గా మీ బాధ్యతలను నిరుపేద ప్రజలకు ఎల్లప్పుడూ అవసరపడేలా చూడాలని తెలిపారు.అలాగే మీ కార్యాలయనికి రైతులు,ప్రజలు ఎవ్వరు వచ్చిన సొంత కుటుంబ సభ్యులుగా చూసుకొని మీ అమూల్యమైన సమయం కేటాయించి వారి సమస్యలను తీర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సత్తినేని సుధాకర్ రెడ్డి,కుల్కచర్ల,చౌడాపూర్ ఉమ్మడి మండలాల మాజీ జడ్పీటీసీ కాట్రావత్ రాందాస్ నాయక్,మక్తవెంకటాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ తనయుడు చిలకల శంకర్,మక్త వెంకటాపూర్ తండా మాజీ వార్డు సభ్యులు విస్లావత్ రమేష్ నాయక్,విస్లావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మధుసూదన్ రెడ్డి

**– కార్యక్రమానికి హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి పొన్నం తదితరులు**

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 16) : రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎలుగంటి మధుసూదన్ రెడ్డి బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. బడంగ్‌పేటలోని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, శాసనమండలి చీఫ్ వీప్, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, డీసీసీ చీఫ్, రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ... జిల్లా పరిధిలోని గ్రంథాలయాల అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, ప్రభుత్వం సహకారంతో అన్ని కేంద్రాలలో ప్రజలకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తానని, సంస్థ కార్యవర్గ సభ్యులు, సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తూ... ప్రజలకు గ్రంథాలయాల చేకూరే ప్రయోజనాలను సమకూర్చి ముందుకు నడిపిస్తానని తెలిపారు.


చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ఎలుగింటి మధుసూధన్‌రెడ్డి


మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం


మధుసూధన్‌రెడ్డిని అభినందిస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్

# డంపింగ్ యార్డును పరిశీలించిన కమిషనర్



మణికొండ, మేజర్ న్యూస్(అక్టోబర్ 16)ః మణికొండ మున్సిపల్‌లోని వట్టినాగుల పల్లి లోని చెత్త డంపింగ్ యార్డులోని తడి చెత్త పోడి చెత్తను వేరు చేస్తూ కంపోస్టు ఎరువుగా తయారుచేసే కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, శానిటేషన్ సూపర్ వైజర్ సంపత్, రవికాంత్‌రెడ్డి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు ప్రారంభం



మణికొండ, మేజర్ న్యూస్(అక్టోబర్ 16)ః మణికొండ మున్సిపల్‌లోని పుప్పాలగూడలోని నూతనంగా నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను మున్సిపల్ చైర్మన్ నరేందర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50లక్షలతో నిర్మితమవుతున్న డ్రైనేజి పనులను పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, వర్కింగ్ ప్రసిడెంట్ కిరణ్‌కుమార్, బాబ్జాని, డిఈఈ శివసాయి, ఏఈ. సంజయ్‌తో పాటు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేస్తే బతకలేం అనే భావన రావాలి

**టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు**



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 16) ః తప్పు చేస్తే సమాజంలో బతకలేమనే భావన ప్రతి ఒక్కరిలో కలిగినప్పుడే నవసమాజ నిర్మాణం సాధ్యమవుతుందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. బుధవారం అత్యాచారాలు జరగడానికి ముఖ్య కారణాలు, పరిస్థితులపై అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఆయన పలు కళాశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బీఏఎం డిగ్రీ కళాశాలలో అధ్యాపకులతో కలిసి సమాజంలో అత్యాచారాలు, అఘాయిత్యాలు పెరగడానికి గల కారణాలను విశ్లేశించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల్లో పాపభీతి సన్నగిల్లిందని ఆందోళన వ్యక్తం చేశారు. క్రమశిక్షణతో కూడిన నడవడికను పిల్లలకు ఇవ్వడంలో తల్లిదండ్రులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎవరికి ఏం జరిగితే మనకెందుకులే అనే ఆలోచనలో ఉన్న ఈ సమాజం అరాచకాలు జరిగినప్పుడు మాత్రం తప్పని ఖండిస్తుందన్నారు. సమాజంలో బాధ్యతగా వ్యవహరించి తనకు తెలిసిన వెంటనే ప్రారంభ దశలోనే చెడు కార్యక్రమాలను నిలువరించినట్లయితే పెద్దపెద్ద నేరాలు జరిగే అవకాశం లేదన్నారు. ముఖ్యంగా పిల్లలకు సెల్‌ఫోన్లు అందించడం ద్వారా వారు ఏం చదువుకుంటున్నారో, ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొని ఉందన్నారు. చిన్నప్పటి నుంచే పిల్లలకు తల్లిదండ్రులు, కుటుంబ పెద్దలు సమాజం పట్ల వారు ఉండాల్సిన తీరును ఉదహరించి చెప్పాలన్నారు. అదేవిధంగా విద్యా సంస్థల్లో ఉపాధ్యాయులు పిల్లలు చెడుదారి పట్టకుండా వారిపట్ల కన్ను వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కుమార్ గౌడ్, బీఏఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటయ్య గౌడ్, సీనియర్ లెక్చరర్ నాగరాజు, అధ్యాపకులు మశ్చేందర్, శ్రీకాంత్, వరలక్ష్మి, అఖిల, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతల్లో మౌళిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

- పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు, మాజీ జడ్పీటీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి
- దెబ్బ్డగూడ బీటీ రోడ్డుకు 2.5 కోట్లు నిధులు కేటాయింపుతో హర్షం
- ఏళ్ళుగా పోరాటం చేసిన నెరవేరిన కాంగ్రెస్ పార్టీ కల

కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 16): రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో మౌళిక వసతుల కల్పన పెద్దపీట వేస్తుందని పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ రోడ్లకు 1377 కోట్లు సీఆర్‌ఆర్ నిధులు కేటాయించడం జరిగింది. మహేశ్వరం నియోజకవర్గానికి 17 కోట్లు నిధులు మంజూరు చేశారు. ఈసందర్భంగా కందుకూరు మండలం దెబ్బడగూడ గ్రామానికి రెండు కిలోమీటర్లు రోడ్డు నిర్మాణానికి 2.5 కోట్లు రూపాయలను కేటాయించడంతో హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు సమావేశానికి జంగారెడ్డి పాల్గొని మాట్లాడుతూ... గత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంత రోడ్లకు నిధులు కేటాయించక నిర్లక్ష్యం చేయడంతో రోడ్లు అధ్వానంగా మారాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. గత పది సంవత్సరాలలో అధికారులకు ఎన్ని సార్లు విన్నవించిన నిధులు కేటాయించ లేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో నిధులు కేటాయించడం గర్వంగా ఉందని జంగారెడ్డి తెలిపారు. నిధులు కేటాయించిన సీఎం రేవంత్‌రెడ్డి, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, జిల్లా ఇంచార్జీ మంత్రి శ్రీధర్ బాబు, మహేశ్వరం ఇంచార్జీ కెఎల్‌ఆర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శేఖర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, జంగయ్య, వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి,దేవేందర్, యాదగిరి, రవి, తదితరులు పాల్గొన్నారు.



## మహిళల అక్రమ రవాణా, వ్యభిచారంను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది : మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 16) : మహిళల అక్రమ రవాణా, వ్యభిచారంను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. బుధవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 17 వ వార్డులో లక్ష్మమ్మ గుడి దగ్గర అయ్యప్ప భవన్ కమిటీ హాల్లో ప్రజల స్వచ్ఛంద సంస్థ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళల అక్రమ రవాణాను నిర్మూలించడానికి ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో రెండవ రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 1996 లో సునిత కృష్ణన్, బ్రదర్ జోష్ వెట్టికాటి ఈ సంస్థను స్థాపించారని గుర్తు చేశారు. ఈ సంస్థ ప్రతి కోణంలో అక్రమ రవాణాను ఎదుర్కోవడానికి, వాణిజ్య, లైంగిక దోపిడీ బాధితులకు గౌరవాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల కో ఆర్డినేటర్ సురేష్ కుమార్, సూపర్ వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో నిందితుడి అరెస్టు

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 16) ః ఎవరూ లేని సమయం చూసి ఇంట్లోకి చొరబడి వెండి, నగదు దోచుకెళ్లిన వ్యక్తిని షాద్‌నగర్ పోలీసులు బుధవారం అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరిచారు. పట్టణ సీఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కడియాలకుంట తండా గ్రామపంచాయతీలోని బూర్జుగడ్డ తండాకు చెందిన నేనావత్ లచ్చిరామ్ దసరా పండగకు ముందు రోజు ఇంటికి తాళం వేసి ఇతర ప్రాంతానికి వెళ్లాడు. ఇది గమనించిన అదే గ్రామ నివాసి ముడావత్ మణిరాం ఇంట్లోకి చొరబడి బీరువా పగలగొట్టి అందులో నుండి వెండి, నగదు దొంగిలించాడు. మరుసటి రోజు ఇంటికి వచ్చిన యజమాని దొంగతనం జరిగిన విషయాన్ని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేయగా అనుమానితుడిగా ఉన్న మణిరాంను అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. నిందితుడు నేరం ఒప్పుకోవడంతో అతని వద్ద ఉన్న 50 తులాల వెండి కడియాలు, 9800 రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకొని, నిందితుడిని కోర్టులో హాజరుపర్చినట్లు తెలిపారు.

# ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎం ఈ ఓ నర్సింగ్ రావు....






**పెద్దేముల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16):** పెద్దేముల్ లోని ప్రాథమిక పాఠశాలను బుధవారం ఉదయం ఎంఈఓ నర్సింగ్ రావు సందర్శించారు.

పెద్దెముల్ ప్రాథమిక పాఠశాల లో ఎఫ్ ఎల్ ఎన్ ఆన్లైన్ లో నమోదు పరిశీలించారు. మరియు ఎఫ్ఎ-1 ఎఫ్ఏ-2 మార్కులు నమోదు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. మరియు పాఠశాల ఆవరణ మరియు తరగతి గదులు శుభ్రంగా ఉండే విధంగా చూడాలని, విద్యార్థులు త్రాగునీటి ఏరియా మరియు త్రాగునీటి కుండీలు శుభ్రపరిచే విధంగా ఉండాలని,విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించే మరుగుదొడ్లు మరియు వాటి పరిసరాలు శుభ్రంగా ఉండేవిధంగా చూసికోవాలని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు మెసేజ్ ద్వారా లేదా ఫోన్ కాల్ ద్వారా సమాచారం అందించి 100% విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలని,పాఠశాల యందు మధ్యాహ్నం భోజనం అందించేటువంటి వారికి సమాచారం అందించి తగిన ఏర్పాటు చేసుకునే విధంగా సమ్మేటివ్ అసెస్మెంట్ -1 పరీక్ష త్వరలోప్రారంభమవుతున్నందున విద్యార్థులకు పరీక్ష పట్ల అవగాహన కల్పిస్తూ సంసిద్ధులుగా తయారు చేయాలని,విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించే విధంగా చూడాలని సూచించారు.అదేవిదంగా నూతన ఉపాధ్యాయులను విధుల్లో చేర్చుకున్నారు.నూతన ఉపాధ్యాయులకు పెద్దేముల్ పీఆర్ టియు సంఘం అధ్యక్షుడు నవీన్ కుమార్, వెంకట్ రెడ్డి లు స్వాగతం పలికారు.

# నూతన ఉపాధ్యాయులకు స్వాగతం తెలిపిన పిఆర్టియు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు క్రిష్టారెడ్డి ,రాములు....

యాలాల, మేజర్ న్యూస్ :(అక్టోబర్ 16 ):మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో డిస్సీ 2024 లో నియామకమై ఉపాధ్యాయులు విధులలో చేరడంతో ఉపాధ్యాయులకు పిఆర్టియు యాలాల్ మండల శాఖ ఘన స్వాగతం తెలిపింది,ఈ సందర్భంగా మండల సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు క్రిష్టారెడ్డి ,రాములు నూతన ఉపాధ్యాయులకు ట్రెజరి ఐడి దరఖాస్తులను విద్యాధికారి సుధాకర్ రెడ్డికి అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లప్పుడు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్టియు సంఘం ముందుంటుందని అత్యధిక సభ్యత్వం కలిగిన సంఘం అన్నారు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఏర్పడిన ఏకైక సంఘమని తెలిపారు,విద్యావ్యవస్థలో సమూల సంస్కరణలు తెస్తూ స్వయంగా విద్యాశాఖను పర్యవేక్షిస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి కంకణం కట్టుకొని నోటిఫికేషన్ ఇచ్చిన



రెండు నెలల్లోనే నియమక ప్రక్రియ పూర్తి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మండల నూతన ఉపాధ్యాయులకు స్వాగతం పలికిన పిఆర్టియు నాయకులు వినోద్ కుమార్, పురుషోత్తం రెడ్డి.....



తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16 ):-తాండూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు నూతనంగా ఎన్నికైన ఉపాధ్యాయులకు తాండూరు మండలం ఎంఈఓ కార్యాలయం సమీపంలో ఎస్జిటి 6 మంది ఉపాధ్యాయులు ,స్కూల్ అసిస్టెంట్ ఏడు మంది ఉపాధ్యాయులకు తాండూరు మండల పిఆర్టియు శాఖ అధ్యక్షులు వినోద్ కుమార్, కార్య అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, నాయకులు రామ్ నరసింహ రెడ్డి,స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .... నూతనంగా ఎన్నికైన ఉపాధ్యాయులకు మా సహాయక సహకారాలు అందిస్తామని, ఉపాధ్యాయుల సమస్యలు మా సమస్యలుగానే తీసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# స్వర్గీయ రిటైర్డ్ ఉపాధ్యాయులు నాగప్ప జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ ....



తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16 ): తాండూరు మండలం చిట్టిగణాపూర్ లోని ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు. గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, స్వర్గీయ నాగప్ప వర్ధంతిని పురస్కరించుకుని ఆయన జ్ఞాపకార్థం కుమారుడు రవి పటేల్, బుధవారం విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు. మధ్యాహ్న భోజనం కోసం విద్యార్థులకు ఇబ్బందు రావద్దనే ఉద్దేశంతో విద్యార్థులందరికి ప్లేట్లను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తరుపున పాఠశాల హెచ్ఎం జీ.నర్సిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివప్ప, నర్సింలు, ఉపాధ్యాయులు ప్రమోద్ కుమార్, శశివర్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ నేతలతో తహసీల్దార్ సమావేశం




కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 16): రాజకీయ పార్టీల నేతలతో కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ సమావేశం నిర్వహించారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నేతలతో ఓటరు నమోదు, జాబితాలో మార్పులు, చేర్పులు, బీఎల్‌వోల ఇంటింటి సర్వే తదితర అంశాలపై చర్చించారు. ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఓటరు జాబితా సవరణకు సహకరించాలని కోరారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహం నిలిపివేత....




**బషీరాబాద్ ,మేజర్ న్యూస్ అక్టోబర్ 16):** బషీరాబాద్ మండలం పరిధిలోని ఓ గ్రామంలో బాల్య వివాహాన్ని జిల్లా బాలల పరిరక్షణ విభాగం లీగల్ ఆఫీసర్ నరేష్ కుమార్ వర్క్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ వీరమని ఆధ్వర్యంలో బాల్య వివాహం నిలిపివేశారు. అందిన సమాచారం మేరకు ఓ గ్రామానికి చేరుకొని చదువు మానేసి ఇంటి దగ్గరే ఉంటున్న 16 ఏళ్ల అమ్మాయికి పెళ్లి చేస్తున్న విషయం తెలుసుకున్న బాలల పరిరక్షణ విభాగ ఆధ్వర్యంలో బాలికలకు వివాహం చేయడం నేరమని కౌన్సిలింగ్ ఇచ్చారు. 18 ఏళ్లు నిండకుండా వివాహం చేస్తే బాలిక తల్లిదండ్రులకు కుమారుడి కి తల్లిదండ్రులకి శిక్ష తప్పదని హెచ్చరించారు.వికారాబాద్ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో సఖి కేంద్రానికి తరలించారు.నేడు ఉదయం చైల్డ్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో బాలిక తల్లిదండ్రులకు కుమారుడి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి బాలికకు న్యాయం జరిగే విధంగాచూస్తామన్నారు.

# జిల్లా డిసిసిబి డైరెక్టర్ గా ఎన్నికైన కనకం మొగులయ్యకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు...



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 16):**కుల్కచర్ల మండల సొసైటీ చైర్మన్ మొగులయ్య ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ వెంకట్ సొసైటీ చైర్మన్ మొగులయ్యను బుధవారం సొసైటీ కార్యాలయంలో కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య మాట్లాడుతూ.. రైతులకు సొసైటీ ద్వారా తాను చేస్తున్న సేవలను గుర్తించి తనకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డైరెక్టర్ గా స్థానం కల్పించడం వల్ల మరింత బాధ్యత పెరగడమే కాకుండా జిల్లాలో కుల్కచర్ల మండల సొసైటీని ప్రథమ స్థానంలో ఉంచుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగాని అంజనేయులు, కామునిపల్లి వెంకట్, చిన్న వెంకట్రాములు, మొగులయ్య పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ జన్మదినోత్సవం సందర్భంగా గోవులకు అరటి పండ్లు పంపిణీ....



వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16):వికారాబాద్ అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కోటిపల్లి మండలంలోని నాగ్ సాన్ పల్లి గ్రామంలో గల లైఫ్ ఫౌండేషన్ లోని 21ఎకరాల విస్తీర్ణంలో గల గోలోక లో సుమారు 50ఆవులకు గాను 50కేజీల అరటిపళ్ళు అందించటం జరిగింది.గోలోక వారి సేవలను అభినందిస్తూ త్వరలోనే గోలోక సందర్శానానికి వస్తామనటం ఎంతో ఆనందం కలిగించే అంశం అని నిర్వాహకులు తెలియజేసారు.వికారాబాద్ పట్టణానికి అత్యంత దగ్గరలో ఇంత చక్కటి గోశాలని అందరూ సందర్శించాలని ఆశిస్తున్నాము.

# మా గ్రామంలో మద్యం వద్దు

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 16) : మా గ్రామంలో మద్యం అమ్మకాలు చేయడానికి వీళ్లేదు.. ప్రశాంతంగా ఉన్న వారంతా మద్యం మత్తులో ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి ఏర్పడింది. దయచేసి మా గ్రామంలో ఉన్న బెల్టు షాపులను మూసివేయాలని కోరుతూ ఆ గ్రామస్థులంతా పంచాయతీలో తీర్మాణం చేశారు. ఫరూఖ్‌నగర్ మండలం గంట్లవెల్లి గ్రామానికి చెందిన యువకులు, మహిళలు బుధవారం గ్రామంలో సమావేశమై బెల్టు షాపులకు వ్యతిరేఖంగా తీర్మాణం చేశారు. గ్రామంలో మద్యం విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని, అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు ఉండడంతో భయానక వాతావరణం ఏర్పడిందని వారు వాపోయారు. ఈ మేరకు గ్రామపంచాయతీలో తీర్మాణం చేయగా పంచాయతీ కార్యదర్శి ఎక్సైజ్ సీఐకి ఫిర్యాదు చేశారు. గ్రామంలో మద్యం అమ్మకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# వికలాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (అక్టోబరు 16) : అంగవైకల్యంతో బాధపడుతూ బయటి ప్రపంచానికి దూరంగా ఉంటున్న వారికి తనవంతుగా సహాయం చేయాలని భావించిన వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు చేగూరి శేఖర్ గౌడ్ బ్యాటరీ ట్రైసైకిళ్లను, ట్రై సైకిళ్లను వికలాంగులకు అందించారు. 80 శాతం కన్న ఎక్కువ అంగవైకల్యం ఉన్నవారికి, నడవలేక బాధపడుతున్న వారిని షాద్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 20 మంది వరకు గుర్తించిన శేఖర్ గౌడ్ వారికి సహాయం చేసేందుకు ముందుకు వచ్చాడు. స్వతహాగా వికలాంగుడైన శేఖర్ ఆరు నెలలుగా హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లిలో గల అలింకో సంస్థ చుట్టూ తిరిగి వారికి సమస్య నివేదించగా విడతల వారీగా బ్యాటరీ ట్రై సైకిళ్లు, ట్రైసైకిళ్లు ఇచ్చినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే రెండవ విడతలో ఏడుగురికి సైకిళ్లను పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## బిజెపి సభ్యత్వంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అక్టోబరు 16): బిజెపి సభ్యత్వంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి అన్నారు.బుధవారం మహేశ్వరం మండల కేంద్రంతోపాటు కల్వకోలు తుక్కుగూడ మున్సిపాలిటీ మంఖాల్ బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బొక్క నర్సింహ్మ రెడ్డి మాట్లాడుతూ...
ఈ రంగారెడ్డి జిల్లాలో బిజెపి సభ్యత్వం ప్రతి ఇంటికి చేరింది..అలాగే ఎక్కువ సంఖ్యలో బిజెపి సభ్యత్వం చేసిన ప్రతి ఒకరికి ధన్యవాదలు తెలియజేస్తూ ఇంకా ప్రతి ఒక్కరూ బిజెపిలో భాగస్వామ్యం కావాలని కోరారు...ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు పాపయ్య గౌడ్ , మదన్ మోహన్ గుప్తా ,కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్, కాసాని వెంకటేష్‌గౌడ్,రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పరమేష్, నర్సింగ్,నరేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంతమహేశ్వరం స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఛైర్‌పర్సన్ హేమలత రాజుగౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అక్టోబరు16): తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ సురామాంబ కంతమహేశ్వర స్వామి దేవాలయంలో ఛైర్‌పర్సన్ బరిగల హేమలత రాజు గౌడ్ ప్రత్యేక పూజాలు నిర్వహించారు. తుక్కుగూడ గ్రామ గౌడ సంఘం నేతలు ఛైర్ పర్సన్ ను సన్మానించారు. ఈ సందర్భంగా హేమలతరాజుగౌడ్ మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాలకు గొంతుకగా స్థానికంగా ఉన్న ప్రతి సమస్య పరిష్కరించే , విధంగా అన్ని విధాలుగా ముందుంటానని హేమలత రాజు గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో తుక్కుగూడ గ్రామానికి చెందిన నేతలు తదితరులు పాల్గొన్నారు.

# జి.రఘునందన్ చారికి పితృవియోగం



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 16): కో ఆప్షన్ సభ్యుడు గుండోజీ రఘునంద చారి తండ్రి రాఘవాచారి మృతి దేవానికి ఘన నివాళులర్పించిన మాజీ మంత్రి సబితా రెడ్డి.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యుడు బాలాపూర్ మాజీ సర్పంచ్ గుండోజి రఘునందన్ చారి తండ్రి గుండోజి రాఘవాచారి మంగళవారం రాత్రి పరమపదించారని తెలిసి ఆయన భౌతికకాయానికి మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. శోకసాంద్రంలో మునిగి ఉన్న ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని సబిత ఇంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అనేక మంది కార్పొరేటర్లు,నాయకులు పెద్దబావి ఆనంద రెడ్డి,వంగేటీ లక్ష్మారెడ్డి, జెనిగా శ్రీనివాస్ యాదవ్, టి. శ్రీనివాస్ రెడ్డి, టి.గిరీష్, సహకార బ్యాంక్ చైర్మన్ మర్రి నరసింహారెడ్డి, రఘునందన చారి, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మ వారి సేవలో.... అందెల శ్రీరాములు

★ మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా అమ్మవారి ఆలయాలలో మహా శాంతి హారతులు ఇవ్వాలని పిలుపు... అందెల



బాలాపూర్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 16): నగరంలోని సికింద్రాబాద్ లో ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన సంఘటన యావత్ హిందూ సమాజాన్ని కలచి వేసిందని ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కేవలం ఒక వర్గానికి కొమ్ము కాస్తుందని భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ సాయి రామ్ నగర్ కాలనీ పేస్ వన్లో రాకేష్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్యాలమ్మ అమ్మవారి శావా ఊరేగింపులో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అందెల మాట్లాడారు.... ఈరోజు ఆలయాల్లోకి వచ్చారు రేపు మన ఇంట్లోకి చొరబడతారు, హిందువులంతా సంఘటితన కావలసిన సమయం ఆసన్నమైందని అమ్మవారికి శాంతి జరిగేలా ఈ శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని అమ్మవారి ఆలయాలలో ఆడపడుచులు అన్నదమ్ములు హిందూ బంధువులు అందరూ కలిసి మహా శాంతి హారతి నిర్వహించాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, ప్రధాన పూజారి నరసింహ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన ఎలుగంటి మధుసూదన్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( అక్టోబర్ 16):రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ గా ఎన్నికై బాధ్యతలు స్వీకరించిన ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి తోపాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయానికి విచ్చేసిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తాండూర్ శాసనసభ్యుడు బొయ్యని మనోహర్ రెడ్డి,చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య, బి ఎం సి కార్పొరేషన్ కమిషనర్ జి రఘుతో కలిసి ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శాసనసభ్యులు కాలే యాదయ్య, బయ్యని మనోహర్ రెడ్డి, తుర్కయంజాల్ మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ మోర్చ కార్యదర్శిగా మంద పాండు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 16): తెలంగాణ భారతీయ జనతాపార్టీ ఎస్సీ మోర్చ కార్యదర్శిగా కందుకూరు మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మంద పాండు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. ఈసందర్భంగా పాండు మాట్లాడుతూ... బీజేపీ సిద్ధాంతాలు, జాతీయ భావాలతో పార్టీ అభివృద్ధికై తన వంతు కృషి చేస్తాని తెలిపారు. కేంద్రంలో అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా పని చేస్తానని పేర్కొన్నారు. తనకు రాష్ట్ర బాధ్యతలు అవకాశం రావడానికి సహకరించిన బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి, మహేశ్వరం బీజేపీ ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నా వెన్నంటి ఉండి సహకరించిన మండల నాయకులకు దన్యవాదాలు ఆయన తెలియజేశారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

★ మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 16): గ్రంథలయాలు విజ్ఞాన భాండాగారాలు అని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించిన ఎలుగంటి మధుసూధన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ... పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి గ్రంథాలయాలు ఎంతో దోహదపడుతాయని, చిన్నారుల్లో చైతన్యానికి నిలయంగా నిలుస్తాయని అన్నారు.మనిషికి విజ్ఞానము మంచి పుస్తకం చదవడంతో వస్తుందని, ఈ దిశగానే రంగారెడ్డి జిల్లాలో యువతి యువకులకు, విద్యార్థులకు ఉపయోగపడే విధంగా బడంగ్‌పేట్‌లో గ్రంథాలయాన్ని రూపుదిద్దుకుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, మౌళిక వసతులతో జిల్లా గ్రంథాలయం ప్రత్యేకతను చాటుతుందని తెలిపారు. మహిళలకు ప్రత్యేక రీడింగ్ రూమ్, పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి నిరుద్యోగ యువతి యువకులు పుస్తకాలు,వారికి ప్రత్యేక విభాగంతో సదుపాయాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, సురసాని వీరారెడ్డి, సింహరెడ్డి, రాంరెడ్డి, సన్నాల శ్రీకాంత్‌రెడ్డి,జనార్ధన్‌రెడ్డి, దూదిపాల చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి టీచర్ శారదమ్మకు వీడ్కోలు



కొందుర్గు, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 16 ) : మండల పరిధిలోని ముట్పూర్ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా అంగన్‌వాడి టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న శారదమ్మకు బుదవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ యువ నాయకుడు కనకమామిడి అంజయ్య ఆద్వర్యంలో పదవి విరమణ పొందిన అంగన్‌వాడి టీచర్ శారదమ్మను శాలువ పూలమాలతో పలువురు సన్మానం చేశారు.ఈ సందర్బంగా కనకమామిడి అంజయ్య మాట్లాడుతూ... మేము క్రమశిక్షణతో విద్యాబుద్దులు నేర్చుకుని మంచి స్థాయిలో ఉన్నమంటే కారణం మా ఊరి అంగన్‌వాడి టీచర్ శారదమ్మ ( పంతులమ్మ ) అని వివరించారు. నేటి చిన్నారులు రేపటి పౌరులుగా తీర్చిదిద్దే బడి అంగన్‌వాడి కేంద్రం అని అన్నారు. భవిష్యత్తులో మంచి నడవడికను నేర్ప గలిగే విధానం అంగన్‌వాడి టీచర్‌కు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలోఅంగన్‌వాడీ టీచర్ అనురాద, మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శిల్పా అరన్యాకు అనుమతి లేదు..!






★ సిద్దులూరు గ్రామ పరిధిలో అక్రమంగా వెంచర్ నిర్మాణం

★ అరకొర అనుమతులతో 112 ఎకరాల లేఔట్, ఫామ్ ల్యాండ్

★ ప్రభుత్వ ఆదాయానికి భారీ గండీ

★ ప్రభుత్వ భూమిలో అక్రమ రోడ్డు నిర్మాణం

★ అటువైపు కన్నెత్తి చూడని అధికారులు

వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16)ః పేద వారు తన సొంత స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టాలంటే పునాధి తీసే క్రమంలోనే గ్రామ పంచాయతీ అధికారులు అనుమతి ఉందా? అని ఆరా తీస్తారు. కాని ఆర్థికంగా రాజకీయంగా పలుకు బడి ఉన్న వారు గ్రామ పంచాయతీల నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగిస్తున్నారు. తాజాగా వికారాబాద్ మండలం సిద్దులూరు పాయగా రెవెన్యూ పరిధిలో అక్రమంగా శిల్పా అరన్యా పేరుతో ఒక వెంచర్ కొనసాగుతుంది. ఈ వెంచర్ నిర్మాణాలలో అనేక అక్రమాలు దాగి ఉన్నాయి. అన్ని హంగులాలతో సుమారు 112 ఎకరాల ఫామ్ ల్యాండ్, వెంచర్‌ను అందచందంగా నిర్మిస్తున్నట్లు నిర్వహకులు ప్రచారం చేసుకుంటున్నారు. కాని ఈ ఫామ్‌ల్యాండ్ వెంచర్‌కు అనుమతులు మాత్రం తీసుకోలేదు. సరైన అనుమతులు తీసుకోకుండానే అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి అందులో ప్లాట్లను విక్రయిస్తున్నారు. ఇప్పటికే కొన్ని ప్లాట్లు అమ్ముడు పోయినట్లు తెలుస్తుంది. కేవలం వారు సుమారు 30 ఎకరాలలోపు డిటిసిపి అనుమతి తీసుకొని ఏకంగా 112 ఎకరాలను అభివృద్ధి చేయడం ఆశ్చర్యకరం. ఎవరైనా వెంచర్‌కు సంబందించి అనుమతులపై ప్రశ్నిస్తే డిటిసిపి లేఔట్ కొంత బాగం తీసుకున్నామని మిగితాది ఫామ్ ల్యాండ్ అని సమాదానం చెప్పడం గమనార్హం.

**గతంలో నిర్మాణాలను కూల్చివేసిన అధికారులు**

గతంలో ఈ వెంచర్‌లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను అధికారులు నేలమట్టం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా వ్యవసాయ భూమిలో రోడ్డు, కాంపౌండ్ వాల్, బీటీ రోడ్డును నిర్మించడంతో అధికారులు స్పందించి పోలీస్ ప్రొటెక్షన్‌తో నిర్మాణాలను కూల్చివేశారు. అధికారులు చర్యలు తీసుకున్నప్పటికి శిల్పా వెంచర్ నిర్వహకులు తీరు మారలేదు. ప్రస్తుతం మరల అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నట్లు తెలస్తుంది.

**ప్రభుత్వ భూమిలో నుండి రోడ్డు నిర్మాణం..**

ఈ వెంచర్ కు అరకొర అనుమతులు తీసుకోవడమే కాకుండా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి మరీ రోడ్డు నిర్మాణం చేశారు. గతంలో ప్రభుత్వ భూమిలో నుండి ధర్జాగా బీటీ రోడ్డు నిర్మించడంతో అధికారులు చర్యలు తీసుకున్నారు. అప్పటి వికారాబాద్ ఎంఆర్ఓగా విధులు నిర్వహించి రవీందర్ సమక్షంలో అక్రమ రోడ్డును తొలగించారు. ఈ అక్రమ రోడ్డు నిర్మాణం సుమారు అర్ధ కిలోమీటరు మేరా ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ఇలా పలు మార్లు నిర్వహకులపై చర్యలు తీసుకున్నప్పటికి వారి తీరు మాత్రం మారడం లేదు. ప్రస్తుతం 10 రోజుల క్రితం అదే ప్రభుత్వ భూమిలో మరల అక్రమంగా రోడ్డును నిర్మించారు. డస్టు, కంకరతో రోడ్డును చదును చేసి రాకపోకలు జరుపుతున్నారు. పలు మార్లు ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**వెంచర్‌కు సరైన అనుమతులు లేవుః ఎంపిఓ దయానంద్**

సిద్దులూర్ పాయగా రెవెన్యూ పరిధిలో కొనసాగుతున్న శిల్పా అరన్యా వెంచర్‌కు సరైన అనుమతులు లేవు. డిటిసిపి నిబంధనల ప్రకారం ఆ లేఔట్‌లో 15 శాతం ప్లాట్లు గ్రామ పంచాయతీపై మార్టిగేజ్ చేసినప్పటికి... గ్రామ పంచాయతీకి చేయాల్సిన 10 శాతం భూమిని వారు రిజిస్ట్రేషన్ చేయలేదు. అంతేకాకుండా గ్రామ పంచాయతీపై రిజిస్ట్రేషన్ చేయడానికి ఆ వెంచర్‌లో ఉంచిన ఖాళీ స్థలం పెద్ద గుంతలా ఉంది. అదే స్థలం గామ పంయాయతీకి రిజిస్ట్రేషన్ చేస్తామంటే తము, గ్రామస్తులు ఒప్పుకోరు. ఇలా వెంచర్ నిర్వహకులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఫైనల్ లేఔట్ అప్రువల్ రావడం ఖష్టం. అందులో అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు తమ దృష్టికి వస్తే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం..

**త్వరలో నోటీసులు ఇస్తాంః ఎంఆర్ఓ లక్ష్మినారాయణ**

సిద్దులూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూమిలో నుండి శిల్పా అరన్యా వెంచర్‌కు అక్రమంగా రోడ్డును నిర్మించారని తమ దృష్టికి వచ్చింది. దీంతో ఆర్ఐ నరేష్‌ను అక్రమంగా నిర్మించిన రోడ్డు నిర్మాణం వివరాలు సేకరించాలని ఆదేశించడం జరిగింది. 4 రోజుల క్రితం ఆర్ఐ సురేష్ ప్రభుత్వ భూమి కబ్జా అయిన ప్రాంతాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. త్వరలో వారికి నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటాం..

## మున్సిపాలిటీలో నీటి సమస్యలు పరిష్కరించాలని హెచ్ఎండబ్ల్యూస్ ఎండి అశోక్ రెడ్డికి వినతి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(అక్టోబర్ 16) : మున్సిపాలిటీలో నీటి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హెచ్ఎండబ్ల్యూస్ ఎండి కె.అశోక్ రెడ్డిని బుధవారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో కలసి వినతి పత్రం అందజేశారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని యంనంపేట్, ఇస్మాయిల్ ఖాన్ గూడ, నారపల్లి, పోచారం గ్రామాలలో బలహీన వర్గాల కాలనీలు, పాత గ్రామాలలో కొత్తగా పైపులైన్ వేయాలని, కట్టి ఉన్న ట్యాంక్‌లకు నీళ్ళు ఎక్కించాలని, వాటర బిల్లులు తగ్గించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గొంగళ్ళ మహేష్ కురుమ నాయకులు నర్రి కాశయ్య కురుమలు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం



కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 16): కొడంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన ఆసిఫ్‌ఖాన్‌ను ముస్లిం మత పెద్దలు, మైనారిటీ నాయకులు సన్మానించారు. మక్కా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ మన్నాన్ రహెబర్ ఆధ్వర్యంలో ఆయనను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్ అబ్దుల్ రషీద్, మాజీ ఉప సర్పంచ్ ఎస్ఎం.గౌసన్, హాఫీజ్ కరీం అష్రఫీ, అబ్దుల్ ఖాదర్, రహెమత్‌ఖాన్, హాజీ, జహేద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు సర్వే ప్రారంభం

★ 10 రోజుల పాటు కొనసాగనున్న సర్వే

★ వికారాబాద్‌లో సర్వేను ప్రారంభించిన సర్వే ఆఫ్ ఇండియా అధికారులు

★ సర్వేను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన కలెక్టర్ ప్రతీక్ జైన్, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్







వికారాబాద్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 16)ః జిల్లాలో మున్సిపల్ పరిదిలో డ్రోన్ ద్వార సర్వే చేసి మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం కల్లెక్ట్రేట్ ఆవరణలో మున్సిపల్ చైర్మెన్ మంజుల రమేష్ మరియు మున్సిపల్ అధికారుల, సర్వే ఆఫ్ ఇండియా అధికారులు, డిటిసిపి అధికారుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రోన్ కు పూజ చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా అభివ్రుదిలో బాగంగా మున్సిపాలిటీకి సమస్యలు లేని మాస్టర్ ప్లాన్ తయారు అవుతుందని, భవిష్యత్ తరాలకు అన్ని డిజిటలైజ్ చేయడమే లక్ష్యం మని అన్నారు. లేటెస్ట్ టెక్నాలజీ, డ్రోన్ కెమెరాల సహాయంతో వికారాబాద్ మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే పకడ్బందీగా క్యాప్చర్ చేయడం జరుగుతుందని. కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 స్కీమ్ కింద రాష్ట్రంలో 50వేల నుంచి లక్ష జనాభా కలిగిన 20 మున్సిపాలిటీలను మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే చేయడం కోసం సెలెక్ట్ చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారి వికారాబాద్ మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ మాస్టర్ ప్లాన్ సర్వే సహాయంతో వికారాబాద్ పట్టణము అభివ్రుది చెందుతుందని,చాల సంవత్సరాల క్రితం రూపొందించిన ప్రణాళికలను ప్రస్తుత అవసరాలకు తగ్గట్టు మార్చేందుకు ఈ డిజిటల్ సర్వే చాల ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటికే ఉపగ్రహాల సాయంతో మున్సిపాలిటీల పరిధిలోని ప్రాంతాల వారీగా ఉపరితలం ఎత్తు, పరిస్థితులు, రోడ్లు, ఇండ్లు, డ్రైనేజీ, తాగునీటి పైపులైన్లు, సెల్ టవర్స్, టాయిలెట్స్, రిజర్వాయర్లు, మార్కెట్లు, వైకుంతధామాలు ఇలా ప్రతిదీ చిత్రాలతో విభాగాల వారీగా సేకరించి బేస్ మ్యాప్‌లను తయారు చేస్తారు. దీన్ని ఆధారం చేసుకుని రాబోయే 30, 40 సం.ల భవిష్యత్ అవసరాలకు తగ్గట్టు అధికార యంత్రాంగం కొత్త మాస్టర్ ప్లాన్‌ను రూపొందించే పనిలో నిమగ్నమైంది అన్నారు. పట్టణాల అభివృద్ధి, సమస్యల పరిష్కారంలో ఈ బేస్ మ్యాప్‌లే కీలకం కానున్నాయన్నారు.అనంతరం కల్లెక్ట్రేట్ సమావేశము హాలు నందుస్తానిక సమస్తలు అదనపు కలెక్టర్ సుదీర్, మున్సిపల్ చైర్మెన్ మంజుల రమేష్, సమావేశంలో పాల్గొన్నారు. డిప్యూటీ డైరెక్టర్ డి.టి మరియు సి పి రమేష్ బాబు పి పి టి ద్వార డ్రోన్ సర్వే ద్వార ఏ విదంగా డేటా తీసుకోవాలి, పూర్తి వివరాలు తెలుపుతూ డేటా తీసుకోవడం పై పూర్తి అవగాహనా కలిపించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, సర్వే ఆఫ్ ఇండియా జాయింట్ డైరెక్టర్ భాస్కర్ చంద్ర ఫరీదా, డిటిసిపి అడిషనల్ డైరెక్టర్ రమేష్ బాబు, మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ రాకేష్ రెడ్డి, టిపిఓ వేణుగోపాల్, సర్వే ఆఫ్ ఇండియా అధికారులు, డిటిసిపి అధికారులు, , మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిరిగిరిపేట్‌లో ఉద్రిక్తత.....



## - ప్రభుత్వ భూమి జోలికి రావోద్దంటున్న గ్రామస్తులు
## - రియల్టర్ల అడ్డగింత

తాండూరు రూరల్ , మేజర్ న్యూస్ (అక్టోబర్ 16):మండల పరిధిలోని సిగిరిపేట్ గ్రామంలో బుధవారం ఉద్రిక్తత నెలకొంది. గ్రామ సమీపంలోని ప్రభుత్వ భూమిలో హద్దులు ఏర్పాటు చేసేందుకు వచ్చిన రియల్టర్లను గ్రామస్తులు అడ్డుకున్నారు. మా గ్రామానికి చెందిన ప్రభుత్వ భూమిలో మీరు ఎందుకు హద్దులు ఏర్పాటు చేస్తున్నారని వారితో గ్రామస్తులు వాగ్వాదం చేశారు. దీంతో వారు వెనుదిరిగి వెళ్లిపోయారు. వివరాలు ఇలా ఉన్నాయి..సిరిగిరిపేట్ గ్రామ శివారులో సర్వే నెంబర్ 105, 106లో 26 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమిని గత యేడాది న్నర క్రితం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎకరాల చొప్పున వేలం పాట నిర్వహించి అమ్మేశారు. ఒక్కొ ఎకరా కొందరు వ్యక్తులు రూ.16 లక్షల చొప్పుల కొనుగోలు చేశారు. దీంతో ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. కొనుగోలు చేసిన వ్యక్తులు రియల్టర్లకు అమ్ముకున్నారు. కొనుగోలు చేసిన రియల్టర్లు బుధవారం రోజు సిరిగిరిపేట్ శివారులోని ప్రభుత్వ భూమిని చదును చేస్తున్నారు. హద్దులు కూడా ఏర్పాటు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద ఎత్తున సంఘటన స్థలానికి వెళ్లారు. తమ గ్రామంలో ఉన్న కొద్ది ప్రభుత్వ భూమిని ప్రభుత్వం ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అమ్మేయడం ఎంటని ప్రశ్నించారు. గ్రామంలో పేదలు ఉన్నారని వారికి ఇంటి స్థలం లేదని.. కావున అట్టి భూమిని పేదల ఇంటి స్థలాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్,తహసీల్దార్లను కలిసి వినతిపత్రం అందజేస్తామని పేర్కొన్నారు. అప్పటి వరకు ప్రభుత్వ భూమిలో ఎలాంటి కార్యకలపాలు నిర్వహించోద్దని గ్రామస్తులు రియల్టర్లను హెచ్చరించారు.

## వ్యవసాయ పంటలను పరిశీలించి న పరిశోధన సైంటిస్ట్ డా,, నాగేష్ డా,, మల్లయ్య

కేశంపేట్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 16): మండల పరిధిలోని అల్వాల గ్రామ రైతుల ఫిర్యాదు మేరకు షాద్ నగర్ వ్యవసాయం అధికారి రాజారత్నం ఆధ్వర్యంలో బుధవారం రాజేంద్రనగర్ పరిశోధన కేంద్రం నుండి ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ నగేష్, డాక్టర్ మల్లయ్య, సంయుక్తంగా అల్వాల గ్రామంలో మొక్కజొన్న పొలాలను పరిశీలించడం జరిగింది. గ్రామంలో మొక్కజొన్న పంటలో చేతికొచ్చే సమయానికి మక్క బుట్టలు గింజలు పూర్తిగా ఏర్పడకుండా తాలు గింజల వలె ఏర్పడుతూ ఒకే కంకి దగ్గర నాలుగైదు కంకులు ఏర్పడి ఒక్క కంకి సరిగా రాక దాదాపు 30- 40% నష్టం రావడం జరిగింది. ఈ పంట పొలాన్ని పరిశీలించిన శాస్త్రవేత్తలు నివేదిక తయారుచేస్తామని రైతులకు వివరించడం జరిగింది. కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి పి. శిరీష, ఏ ఈ ఓ వినయ్, రైతులు లంకాల సురేష్ రెడ్డి,చేగూరి శ్రీశైలం , సూరి వెంకటేష్, తిరుమలరెడ్డి రవీందర్, చెన్నయ్య, మహేందర్, మల్లేష్, పాండు మొదలగు రైతులు పాల్గొనడం జరిగింది.



# డబ్బులు చెల్లించు... మెమో పట్టుకాపో...

## -కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల వార్డెన్ బాలచందర్
## -పేద గిరిజన విద్యార్థుల కష్టాలను పట్టించుకోని అధికారులు



**చౌడాపూర్, మేజర్ న్యూస్( అక్టోబర్ 16):** చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో రోజు రోజుకు ఒక ఘటన వెలుగు చూడటం పేద విద్యార్థులను, తల్లిదండ్రులను ఆచార్యానికి గురిచేస్తుంది. గతంలో పాఠశాలల ప్రారంభోత్సవంలో గత సంవత్సరంలో చదివిన పదవ తరగతి విద్యార్థులు బదిలీ సర్టిఫికెట్ల కోసం వెళ్లినప్పుడు కూడా ఒక్కో విద్యార్థి దగ్గర బదిలీ సర్టిఫికెట్ కోసం రూ.200 వసూలు చేసి తీసుకోవడం జరిగిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తూ మరల ఇప్పుడు పదవ తరగతి మెమో కోసం వచ్చినందుకు కూడా మళ్లీ రూ.200 ఇవ్వండి మెమో తీసుకెళ్లండి అని గిరిజన ఆశ్రమ పాఠశాల వార్డెన్ బాలచందర్ విద్యార్థులను బెదిరిస్తున్న తీరు విద్యార్థులను ఆచార్యానికి గురి చేస్తూ కంటనీరు పెట్టిస్తుంది. పేద కుటుంబంలో పుట్టి చదువుకు ఆమడ దూరంలో ఉన్నామని గత ప్రభుత్వాలు స్పందించి గిరిజన ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేసి ప్రభుత్వ విద్య ప్రతి విద్యార్థికి అందాలనే సంకల్పంతో ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యను అందిస్తే వార్డెన్ బాలచందర్ డబ్బులు వసూలు చేస్తూ మాకు విద్యను దూరం చేస్తున్నాడని విద్యార్థులు అయోమయానికి గురవుతూ, ఇప్పటికైనా పై అధికారులు డిటిడిఓ కమలాకర్ రెడ్డి,కలెక్టర్ స్పందించి వార్డెన్ బాలచందర్ పై తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లాలో ఇద్దరూ సీఐలు బదిలీ....

### -వికారాబాద్ టౌన్ సిఐగా బి.భీమ్ కుమార్
### -ధారూర్ సిఐగా సి.రఘురాములు
### -ఉత్తర్వులు జారీచేసిన ఎస్పీ నారాయణ రెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16): వికారాబాద్ జిల్లాలో ఇద్దరూ సీఐలను బదిలీ చేస్తూ బుధవారం జిల్లా ఎస్పీ కే. నారాయణరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. వికారాబాద్ జిల్లా ధారూర్ సీఐ గా పనిచేస్తున్న బి.భీమ్ కుమార్ ను వికారాబాద్ టౌన్ సిఐగా, వికారాబాద్ సిసిఎస్ సీఐ గా పనిచేస్తున్న సి.రఘురాములను ధారూర్ సీఐ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## భర్త కనిపించడం లేదు అని భార్య ఫిర్యాదు

### - కేశంపేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన భార్య గడ్డల శ్రీలక్ష్మి



కేశంపేట్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 16): భార్య పిల్లలను వదిలి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు ఆచూకీ తెలపండి అని కేశంపేట పోలీస్ స్టేషన్ లో బుధవారం ఫిర్యాదు చేసిన భార్య గడ్డల శ్రీలక్ష్మి వివరాల్లోకి వెళ్ళగా.. మహబూబ్ నగర్ జిల్లా బాలనగర్ మండలం సూరారం గ్రామని కీ చెందిన గడ్డల యాదగిరి తండ్రి బాలకృష్ణయ్య వయసు 37 వృత్తి కూలీ భార్యాభర్తలు కలిసి ఇద్దరు తల్లిగారు గ్రామం దత్తాయపల్లి కేశంపేట మండలానికి దసరా పండుగ కు 12వ తేదీ వచ్చి మరుసటి రోజు ఉదయం హైదరాబాదుకు వెళ్తన్నానని చెప్పి వెళ్ళినాడు. 16 తేదీ బుధవారం వరకు రాలేదు చుట్టుపక్కల మరియు బంధువులని ఆచూకీ అడిగిన ఎక్కడ ఆచూకీ తెలియడం లేదు ఇంట్లో నుంచి వెళ్లిపోయిన భర్త ఆచూకీ కనుక్కొని న్యాయం చేయాలని కేశంపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన భార్య గడ్డల శ్రీలక్ష్మి, కేసు నమోదు చేసి ఆచూకీ కోసం విచారణ చేపడతామని పోలీసులు తెలిపారు.

## ఆ క్రీడా ప్రాంగణానికి దారి ఎక్కడా...?

### -క్రీడా ప్రాంగణంలో పెద్ద ఎత్తున నిర్మాణ సామాగ్రి
### -నిబంధనకు విరుద్ధంగా నిర్మాణాలు నిర్మాణ సామాగ్రి

శంషాబాద్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 15) : శంషాబాద్ మధుర నగర్ లోని 23వ వార్డు లో గల క్రీడా ప్రాంగణం అయితే ఈ క్రీడా ప్రాంగణానికి నిత్యం చిన్నారులు అక్కడ ఏర్పాటు చేసిన ఆట వస్తువులతోటి జిమ్ములతోటి ఆటవిడుపు కోసం వచ్చి వెళుతుంటారు. అయితే గత నెల రోజులుగా ఈ క్రీడా ప్రాంగణం పక్కనే ఓ నిర్మాణదారుడు ఇంటి నిర్మాణం చేస్తూ ఇంటి సామాగ్రి మొత్తం కూడా ప్రాంగణంలోనే హిస్టారీతిగా కంకర ఇసుక ఇనుప సామాగ్రి గ్రౌండ్ మొత్తం కూడా ఎక్కడపడితే అక్కడ వేయడంతో ఆ క్రీడా ప్రాంగణంలోకి రావాలి అంటే ఈ నిర్మాణ సామాగ్రినంత దాటుకొని రావాల్సిన దుస్థితి. ఇలా ఓ నిర్మాణదారుడు యదేచ్ఛగా పార్కు స్థలంలో సామాగ్రినంత ఇష్ట రీతిన సామాగ్రి వేసి నిర్మాణం చేపడుతుండడం తో స్థానికులు కాలని వాసులు ఆరోపిస్తున్నారు ఇక్కడ గృహ నిర్మాణాలు 111 జీవో పరిధిలో వస్థాయి కాబట్టి అనుమతి లేదు నిర్మాణాలు జరుగుతున్నాయి అది అలా ఉంచితే క్రీడా ప్రాంగణంలో హిస్టారీతిగా నిర్మాణ సామాగ్రి వేయడం ఎంతవరకు సమంజసం గతంలో ఈ క్రీడా ప్రాంగణం ప్రభుత్వ స్థలం ఈ క్రీడా ప్రాంగణం చుట్టూ ఇనుప ఫెన్సింగ్ సైతం వేశారు. మరి ఈ పార్కు ప్రాంతం లోనే ఓ వైపున ఇంటి నిర్మాణం చేస్తున్నారు.దీనికి తోడు నిర్మాణ సామాగ్రి విచ్చల విడిగా పార్కు లో వేసి నిర్మాణాలు చేసుకోవడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

## చేపల వేటకు వెళ్ళి వ్యక్తి మృతి



షాబాద్ మేజర్ న్యూస్ ( అక్టోబర్ 16 ) :షాబాద్:చేపల వేటకు వెళ్ళి వస్తానని చెప్పి వెళ్లిన వ్యక్తి మృతి చెందిన సంఘటన షాబాద్ మండలంలోని కేశవగూడ గ్రామంలో చోటు చేసుకుంది. షాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...కేశవ గూడ గ్రామానికి చెందిన తోటమీది యాదయ్య తండ్రి అంతయ్య (35సం) మంగళ వారం రోజు మధ్యహ్నాం సుమారుగా 12:00 గం సమయంలో ఇంట్లో చేపలు తెస్తానని చెప్పి వెళ్లిన వ్యక్తి ప్రమాద వశాత్తూ షాబాద్ పహిల్వాన్ చెరువులో పడి మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే ఇందిరమ్మ కమిటీల లక్ష్యం





## -తోటకూర వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి

**కీసర/ మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16) :** నియోజక వర్గం లోని మేడ్చల్ పట్టణం లోని నవ భారత్ ఫంక్షన్ హాల్ లో బుధవారం ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుకు ఉమ్మడి మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిలు మాట్లాడుతూ...

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మేడ్చల్ నియోజకవర్గంలోని కీసర ఉమ్మడి మండలంలోని అన్ని గ్రామాలలో, మేడ్చల్ పురపాలక సంఘం, మండలంలోని గ్రామాల్లో వినూత్నంగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ఇందిరమ్మ కమిటీలు ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులైన వారిని ఎంపిక చేసి వారికి అందేలా చేయడమే కాంగ్రెస్ పార్టీ ఉద్దేశమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ఎలాంటి పొరపాట్లు, అవకతవకలకు తావివ్వకుండా ఇందిరమ్మ కమిటీలతో ప్రభుత్వ పథకాలు అమలయ్యేలా ప్రభుత్వం తగు చర్యలను తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింహులు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణారెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ మర్రి దీపిక నర్సింహారెడ్డి, వైస్ ఛైర్మన్ చీర్ల రమేష్, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మైదా మంచిదే అనుకుని అతిగా తింటున్నారా.. మీరు కచ్చితంగా ఈ విషయం తెలుసుకోవాలి..!

సాధారణంగా చాలామంది చపాతి, పరోట, రుమాలీ రోటి, తందూరీ రోటి లాంటి వాటిని ఇష్టంగా తింటుంటారు. అవి ఆరోగ్యానికి ప్రమాదం కాకపోయినా వాటి తయారీకి మైదాను ఎక్కువగా వాడితే మాత్రం ముప్పు తప్పదంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇండ్లలో సంగతి ఎలా ఉన్నా బయట హొటళ్లు, టిఫిన్ సెంటర్లలో మాత్రం మైదాను విపరీతంగా ఉపయోగిస్తుంటారు. మైదాపిండి గోధుమ పిండి కంటే తక్కువ ధరకు లభించడం, మైదాతో చేసే పదార్థాలు తెల్లగా, రుచిగా ఉండటం దాని అతి వినియోగానికి కారణం. అయితే ఆరోగ్యానికి మంచిది కాదు కాబట్టి మైదా పిండితో చేసే పదార్థాలను తినే ముందు ఒకటికి రెండుసార్లు బాగా ఆలోచించాలని హెల్త్ ఎక్స్‌పర్ట్స్ హెచ్చరిస్తున్నారు.మిల్లులలో గోధుమ పిండిని బాగా పాలిష్ చేసి, వివిధ రసాయనాలను కలిపి మైదా పిండిని తయారు చేస్తారు. ఎక్కువగా పాలిష్ చేయడంవల్ల మైదాపిండికి మెత్తదనం, క్లోరైడ్ గ్యాస్, బైంజైల్ పెరాక్సైడ్ లాంటి రసాయనాల మిక్సింగ్‌వల్ల తెల్లదనం వస్తాయి. ఈ



రసాయనాలు ఆరోగ్యానికి హానికరం. అందుకే చైనాతోపాటు, యూరప్ దేశాలు బెంజైల్ పెరాక్సైడ్ వాడకంపై నిషేధం విధించాయి. .1. మనం తిన్న ఆహారం జీర్ణం కావాలంటే అందులో తప్పనిసరిగా ఎంతోకొంత పీచు పదార్థం ఉండాలి. కానీ మైదాలో పీచుపదార్థం జీరో. కాబట్టి మైదా త్వరగా జీర్ణం కాకుండా పేగుల్లో పేరుకుపోతుంది. దీనివల్ల పేగుల్లో పుండ్లు పడే ప్రమాదం ఉన్నది. అవి ముదిరితే క్యాన్సర్ లాంటి తీవ్రమైన ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తాయి. 2. మైదా పిండిని గోడలకు పోస్టర్లను అంటించడానికి ఎక్కువగా ఉపయోగిస్తారు. ఎందుకంటే మైదాపిండిలోని జిగురు పోస్టర్లు గోడకు గట్టిగా అంటుకునేలా చేస్తుంది. మైదాతో చేసిన పదార్థాలను తిన్నప్పుడు అవి మన పేగులకు కూడా అలాగే అతుక్కుపోతాయి. దాంతో వాటిలో క్రిములు ఉత్పత్తయ్యి ఇన్ఫెక్షన్‌లను కలుగజేస్తాయి. 3. మైదాపిండివల్ల కిడ్నీల్లో రాళ్లు కూడా ఏర్పడతాయి. గుండె జబ్బులు వచ్చే అవకాశం కూడా ఉన్నది. అంతేగాక మహిళలల్లో బ్రెస్ట్ సంబంధ సమస్యలు ఉత్పన్నమవుతాయి.